తరంగాలు
జాతీయ దినపత్రిక
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
శుక్రవారం
5 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 308
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## మద్యం కేసులో కవితే అసలు సూత్రధారి



- అవినీతి కేసుల్లో ఆడవారికి బెయిల్ ఇవ్వరాదు
- అప్రూవర్‌కు బెదరింపులు..ఆధారాలు ధ్వంసం
- కవితపై కోర్టులో ఇడి వాదనలు
- సోమవారానికి తీర్పును వాయిదా వేసిన కోర్టు

**తరంగాలు/న్యూఢిల్లీ,**

ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం తిహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై రౌజ్ అవెన్యూ కోర్టులో వాదనలు ముగిశాయి. ఈడీ దాఖలు చేసిన కౌంటరుపై కవిత తరఫు న్యాయవాదులు రిజాయిండర్ దాఖలు చేశారు. కుమారుడి పరీక్షల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కవిత తరఫున మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు. బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్షులను ప్రభావితం -మిగతా 2 లో

## అసలు కథ ముందుంది

- గత 10 ఏళ్లు కేవలం ట్రైలర్ మాత్రమే
- గత పదేళ్లలో దేశంలో అభివృద్ధి
- బీహార్ ప్రచార ర్యాలీలో ప్రధాని నరేంద్రమోడీ



**తరంగాలు-జముయ్,**

గత పదేళ్ల కాలంలో కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేసిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మూడో సారి గెలిచిన తర్వాత అసలైన అభివృద్ధి చేసి చూపిస్తామని, హామీలను నెరవేరుస్తామని ఆయన అన్నారు. గురువారం బీహార్ రాష్ట్రంలోని జముయ్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో ప్రధాని ప్రసంగించారు. బీజేపీ, ఎన్డీయేలకు అనుకూల పవనాలు బీహార్‌లో మాత్రమే కాదని, దేశంలో మారుమూల అంతా వినిపిస్తున్నాయని ప్రధాని చెప్పారు. గత 10 ఏళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే అని, ఇంకా చేయాల్సింది చాలా ఉందని -మిగతా 2 లో

## నేత కార్మికులపై కాంగ్రెస్ కక్ష

- వారి ఉపాధిపై దెబ్బకొట్టిన సర్కార్
- కాంగ్రెస్ రాకతో చీకట్లు అలముకున్నాయి
- వెంటనే ఆదుకునే ఏర్పాట్లు చేయాలి
- సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ బహిరంగ లేఖ



**తరంగాలు హైదరాబాద్,**

నేతన్నలపై కాంగ్రెస్ సర్కారు కక్ష కట్టిందని, ఎందుకింత కక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు.నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా?... కార్మికులు రోడ్డున పడ్డా కనికరించరా?.. అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా -మిగతా 2 లో

## కేజ్రీవాల్ కు ఢిల్లీ కోర్టులో ఊరట



### సిఎం పదవి తొలగించాలన్న పిటిషన్ తిరస్కరణ

**తరంగాలు-న్యూఢిల్లీ,**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ తిహార్ జైలులో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టులో ఊరట లభించింది. జైలులో ఉన్న ఆయనను సీఎం పదవి నుంచి తొలగించాలని దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు గురువారం రోజున తిరస్కరించింది. సీఎం పదవిలో కొనసాగాలా వద్ద అనే అంశం కేజ్రీవాల్ వ్యక్తిగతంగా నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది కోర్టు తెలిపింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ కస్టడీలో ఉన్నందున కేజ్రీవాల్‌ను సీఎం పదవి నుంచి తొలగించాలని కోరుతూ వారం రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది.హిందూ సేన జాతీయ అధ్యక్షుడు, సామాజిక -మిగతా 2 లో



## జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

- జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్

**తరంగాలు-హైదరాబాద్,**

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని బాబూజీ సేవలను సీఎం రేవంత్ -మిగతా 2 లో

## బీఆర్ఎస్ నేతలు సిగ్గుపడాలి..

-గత పదేళ్లుగా రుణమాఫీ చేయలేదు
-గతంలో అన్ని రంగాల్లో అవినీతి రాజ్యం ఏలింది
-మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**తరంగాలు-హైదరాబాద్,**

గతంలో అన్ని రంగాల్లో అవినీతి రాజ్యం ఏలింది అని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గతంలో చేసిన తప్పులను రిదిద్దుకుంటూ ఈ ప్రభుత్వం ముందుకు వెళు తుంది తెలిపారు. వర్షాలు సరిగ్గా లేకపోవడం వల్ల ప్రాజెక్ట్ లలో నీళ్లు లేవు.. నాగార్జున సాగర్ లో గేట్లు ఎత్తిన నీళ్ళు రాని పరిస్థితి నెలకొంది.. ఈనాడు మంచి నీళ్లను ప్రక్క రాష్ట్రాల నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పాడింది. సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి -మిగతా 2 లో





## 15వతేదీకి ఎస్ఏ-2 పరీక్షల వాయిదా

తరంగాలు-హైదరాబాద్

ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు నిర్వహించే ఎస్ఏ-2 పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ పరీక్షలను ఏప్రిల్ 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. ఏప్రిల్ 15 నుంచి 22వ తేదీ వరకు ఎస్ఏ-2 పరీక్షలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 23వ తేదీన ఫలితాలు ప్రకటించి, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం -మిగతా 7 లో

## ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్‌కే సాధ్యం

- బిఆర్ఎస్ ప్రతిపక్షంగా కూడా పనికిరాదు
- గత పాపాలకు బాధ్యత లేదన్నట్లుగా బిఆర్ఎస్ వైఖరి
- వ్యక్తిగత, రాజకీయ అవసరాలకు ట్యాపింగ్ దుర్వినియోగం
- బిఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ చేయదు
- తెలంగాణలో 12 నుంచి 14 సీట్లు గెలవబోతున్నాం
- తుక్కుగూడ నుంచే కాంగ్రెస్ సమరశంఖం పూరిస్తాం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడిరంగారెడ్డి,



**తరంగాలు-రంగారెడ్డి,**

దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకైక దిక్కు కాంగ్రెస్ మాత్రమేనని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అవాస్తవాలు మాట్లాడే బీఆర్ఎస్ ప్రతిపక్షంగా కూడా పనికిరాదని ఎద్దేవా చేశారు. 10 ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ నాయకులు గత పాపాలకు బాధ్యత లేదంటే ఎలా అని నిలదీశారు. దేశ -మిగతా 2 లో



## రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్

-బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్ నాగర్‌కర్నూలు అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తామని చెప్పి.. ఇచ్చిన మాటను తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాగర్‌కర్నూలు ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో -మిగతా 6 లో

తరంగాలు Tharangalu Daily News Paper

# నేత కార్మికులపై కాంగ్రెస్ కక్ష

(మొదటి తరువాయి)

గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తరువాత సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం తెలంగాణలో ఏర్పడిందని అన్నారు. నేతన్నల బతుకులు ఆగం అయ్యేలా కాంగ్రెస్ విధానాలు ఉన్నాయని, నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్డర్లు అపేసిందని మండిపడ్డారు. గతంలో మాదిరిగా నేతన్నలకు చేతినిండా అర్డర్లు వేంటనే ఇవ్వాలని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని.. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. అవసరం అయితే మరింత సాయం చేయాలని సూచించారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్దతతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదన్నారు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరమని, వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ సర్కార్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ అన్నారు. ఈ పదేండ్లలో నేతన్నలకు చేతి నిండా పని కల్పిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సమైక్య రాష్ట్రంలో నాటి సంక్షోభం నెలకొందని ఆయన పేర్కొన్నారు. నేతన్నలకు ఆర్డర్లు ఆపడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో మాదిరే నేతన్నలకు చేతి నిండా పని కల్పించాలని కోరారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలి. అవసరమైతే మరింత సాయం చేసి ఆదుకోవాలన్నారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్దతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరం. వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లు పండుగలా కళకళలాడిన చేనేతరంగం.. మీ కాంగ్రెస్



రాగానే మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో వస్త్ర పరిశ్రమ ఎలాంటి దుర్భర పరిస్థితుల్లో మునిగిపోయిందో.. మళ్లీ కాంగ్రెస్ వచ్చి నాగులునెలలు గడవకముందే అదే విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటోంది. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరి వల్ల గత నాలుగు నెలలుగా నేతన్నలు చేనేత పనులకు దూరం అవడంతోపాటు, పవర్ లూమ్స్ పూర్తిగా బంద్ అయ్యాయి. చేనేత కార్మికులు, పవర్ లూమ్ ఆసాములతోపాటు కార్మికులు రోడ్డున పడటంతో.. పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ముందు చూపు లేకపోవడం వల్ల వేలాది మంది నేతన్నలు, పవర్ లూమ్ కార్మికులు, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో వారి జీవితాలు దుర్భరంగా మారుతున్నా మీ ప్రభుత్వానికి కనీస కనికరం లేదు. తమకు పని కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మిక లోకం.. ప్రతినిత్యం దీక్షలు, ధర్నాలు, నిరసనలతో.. ఏదో ఒక రూపంలో తమ ఆందోళన కొనసాగిస్తున్నప్పటికీ మీ ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేకపోవడం అత్యంత దారుణమైన విషయం. ఆదుకోవాల్సిన అధికార పార్టీ నేతలే కార్మికులను అవమానించేలా మాట్లాడటం.. వారి మనోస్థయిర్యాన్ని మరింత దెబ్బతీస్తోంది. ఇటీవల కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం ప్రతి కార్మికుని గుండెను గాయపరిచింది. ఈ క్రమంలోనే ఆర్థిక ఇబ్బందులతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తడుక శ్రీనివాస్ అనే నేత కార్మికుడు ఉరి వేసుకుని తనువు చాలించాడు. ఇది ఆత్మహత్య కాదు.. ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యగానే నేతన్నలు భావిస్తున్నారు. నేతన్నలపైనా కాంగ్రెస్ కున్న చిన్న చూపు ఈ వ్యాఖ్యల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. కొత్తగా ప్రభుత్వంలోకి వచ్చిన మీకు ఒక్క సారి గతం గురించి వివరించే ప్రయత్నం చేస్తున్నాను. సరిగ్గా ఇవే పరిస్థితులు సమైక్యరాష్ట్రంలో నెలకొని ఉండేవి. తెలంగాణ సాధించాక పాలనా పగ్గాలు చేపట్టిన కేసిఆర్ గారు తెలంగాణలో నేతన్నలను, వస్త్ర పరిశ్రమకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, సంక్షోభం నుంచి గ్టటెక్కించడానికి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. చిక్కిశల్యమైన ఈ పరిశ్రమను ఆదుకోవడానికి స్వయంగా వస్త్ర పరిశ్రమ పెద్దలను పిలిపించి ఒక రోజంతా అధికారులతో కలిసి అప్పటి సీఎం కేసిఆర్ గారు సమీక్ష నిర్వహించారు. నేతన్నల వేతనాలను, కూలీలను రెట్టింపు అయ్యేలా, ప్రతి కార్మికుడు నెలకు 15 నుంచి 20 వేలు సంపాదించుకుని గౌరవప్రదంగా జీవించేందుకు పటిష్టమైన కార్యాచరణను రూపొందించారు. అనేక వినూత్నమైన సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చారు. చేనేత మిత్రా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలు ప్రారంభించాము. వీటి కోసం భారీ ఎత్తున గత 60 ఏండ్లలో ఎప్పుడు లేనంత బ్జడెట్ కేటాయించాము. గతంలో ఇతర రాష్ట్రాలనుంచి సరఫరా అయ్యే, రాజీవ్ విద్యా మిషన్, సర్వశిక్ష అభియాన్ కార్యక్రమాల ఆర్డర్లను రాష్ట్రంలోని నేతన్నలకు ఇచ్చి, చేతి నిండా పని కల్పించింది నాటి ప్రభుత్వం. దీంతో అప్పటిదాకా ఉపాధి లేక అల్లాడిన కార్మికులకు పని లభించింది. సంప్రదాయంగా వస్తున్న వృత్తిని కొనసాగిస్తూనే పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా వారిని తీర్చిదిద్దేందుకు కూడా ప్రభుత్వం తోడ్పాటునందించింది. మగ్గాల అధునీకీకరణ, రుణాల మాఫీ, మార్కెట్ తో అనుసంధానం వంటి అల్ రౌండ్ అప్రోచ్ తో ముందుకు సాగింది. వీటన్నింటి వలన కార్మికులకు ఉరట లభించడంతో, వీరికి మరింత పని కల్పించడంతోపాటు, కడుపునిండా అన్నం పెట్టేలా బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన బతుకమ్మ చీరల పథకం ప్రారంభించింది. బతుకమ్మ చీరల ఆర్డర్లు కూడా అందించడంతో.. కార్మికులకు చేతి నిండా పని దొరికింది.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్‌కే సాధ్యం

(మొదటి తరువాయి)

భద్రతకు వాడాల్సిన కమ్యూనికేషన్ వ్యవస్థను కేసీఆర్, కేటీఆర్ వ్యక్తిగత అవసరాలకు వినియోగించారని ధ్వజమెత్తారు. తుక్కుగూడలోని ' జన గర్జన' సభ ఏర్పాట్లను గురువారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కదం తొక్కుదాం.. కాంగ్రెస్ తడాఖా దేశానికి చాటుదామని పిలుపునిచ్చారు. తుక్కుగూడ ' జన గర్జన' సభ ఈ దేశానికి దిశానిర్దేశం చేయ నుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోను తుక్కుగూడ సభ నుంచే ఏఐసీసీ నాయకత్వం ప్రకటించనుందని తెలిపారు. వ్యక్తిగత కుటుంబ జీవితాలు, వ్యాపారాలు, అధికారులు, జడ్జీలు ఏం మాట్లాడుకుంటున్నారో నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ నేతలు తెలుసుకున్నారని విరుచుకుపడ్డారు. జూన్ మాసంలో వచ్చిన వర్షాలను కేసీఆర్ ఒడిసి పట్టలేదన్నారు. అవసరం లేకున్నా గొప్పల కోసం నాగార్జున సాగర్ నీటిని కిందికి ఎందుకు వదిలారని ప్రశ్నించారు. 64.75 లక్షల మంది రైతులకు రైతుబంధును రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. రైతుబీమా కింద రూ. 1500 కోట్ల ప్రీమియం ప్రభుత్వమే చెల్లించిందని అన్నారు. ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులు, పెన్షనర్లకు జీతాలు అందజేస్తున్నామని చెప్పారు. 30 వేల ఉద్యోగాలను మూడు నెలల్లో ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామని అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు వరంగల్ నుంచి మహబూబ్‌నగర్ వరకు తుక్కుగూడ సభకు కదలి రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ చేతగాని తనం వల్లే తెలంగాణలో నీటి ఎద్దడి వచ్చిందని భట్టి విక్రమార్క అన్నారు. వర్షాకాలంలో పడిన వర్షాల కారణంగా వచ్చిన నీటిని వడిసి పట్టుకోకుండా ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు నీటిని ఎందుకు అందించడం లేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. అయినా రాష్ట్రంలో నీటి సమస్య ఉండకూడదని యుద్ధ ప్రాతిపదికన పనిచేసి నీటి సమస్య లేకుండా చేశామని చెప్పారు. పొలాల్లో పెట్టే దిష్టి బొమ్మల వలే పొలాల వెంట మాజీ సీఎం కేసీఆర్ తిరుగుతూ నీళ్లు అందించలేదని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దశాబ్ద కాలంలో కాంగ్రెస్ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 12 నుంచి 14 ఎంపీ సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో గతంలో ఉన్నవారు కూడా కాంగ్రెస్ నాయకులేనని బీఆర్ఎస్ ఖాళీ అవ్వడం ఖాయమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కాంగ్రెస్‌కి పోటీనే కాదని భట్టివిక్రమార్క చెప్పారు. దేశంలో బీజేపీ పతనం మొదలైంద న్నారు. యువత భవిష్యత్ దృష్ట్యా ఆచి తూచి ఓటు వేయాలని కోరారు. మనందరి భవిష్యత్ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మనం వేసే ఓటు మీద ఆధారపడి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను, వనరులను అల్లకల్లోలం చేసిన దుర్మార్గపు పార్టీకి ప్రజలు గుణ పాఠం చెప్పారన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఎవరినైనా ప్రశ్నించాలంటే భయం, రాయాలంటే భయపడే పరిస్థితుల నుంచి ప్రతి పౌరుడు ఓటు వేసి ఆ పార్టీని బొంద పెట్టారని చెప్పారు. రాబోయే రోజుల్లో ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని కరెంట్ సమస్యలు రాకుండా మెరుగైన విద్యుత్ అందిస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి దగ్గర నుంచి మొదలు పెడితే తనతో పాటు ప్రతి మంత్రి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ వలే రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టం, పెట్టలేమన్నారు. సీఎం, మంత్రులు ఎవరు ఢిల్లీ వెళ్లిన ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలకు కావాల్సిన నిధులు తీసుకు రావడానికేనని వివరించారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కావాల్సిన పనులకు అడ్డంకులు ఉంటే సీఎం రేవంత్ వెంటనే ఆ అడ్డంకులు తొలగించారని చెప్పారు. 10 ఏళ్ల నుంచి అభివృద్ధి పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికొదిలేస్తే వాటిని గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేవలం మూడు నెలల్లో ఏయే శాఖల్లో పెండింగ్ పనులు ఉన్నాయో ఆ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మ్మం జిల్లా సింగరేణి పుట్టిన ప్రాంతం, ఈ రోజు సింగరేణి గానీ, అత్యంత విద్యుత్ వెదజల్లే ప్రాంతమని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కూడా రవాణా ఖర్చు తగ్గించేందుకు కృషి చేస్తున్నార న్నారు. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పని చేస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తుక్కుగూడ లో బహిరంగ సభ ఏర్పాటు చేసి 6 గ్యారెంటీలు ప్రకటించామని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ గ్యారెంటీలను అమలు చేశామని తెలిపారు. ఇప్పుడు అదే ప్రాంతంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి దేశంలో అమలు చేసే గ్యారెంటీల గురించి ఏఐసీసీ అగ్ర నేతలు ప్రకటిస్తారని అన్నారు. బహిరంగ సభను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి విజయవంతం

# బీఆర్ఎస్ నేతలు సిగ్గుపడాలి..

(మొదటి తరువాయి)

కృషి చేస్తున్నారు.. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుంది అని ఆయన చెప్పుకొచ్చారు. మన గారెంటీలను దేశం మొత్తం చూస్తుంది.. కష్టకాలంలో కరువు కాలంలో ఉన్నాం.. పరిపాలన ప్రభుత్వం మీద మీరు ఏ రకమైన అనుమానాలకు తావు లేదు.. పరిపాలనలో ఎప్పుడు కూడా ఛీ అనిపించుకోమని మంత్రి తుమ్మల అన్నారు.బీఆర్ఎస్ నేతలు రుణ మాఫీ మీద మాట్లాడేందుకు సిగ్గు వుండాలి అంటూ మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళు ్లగా రుణ మాఫీ చేయలేకపోయారని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో సాగు నీరు ఎక్కడ ఎండిపోలేదు.. రోజుకి 50 కోట్లు ఖర్చు పెట్టి ఒక్క నిమిషం కూడా కరెంట్



పోకుండా చూస్తున్న ప్రభుత్వం మాది.. పార్లమెంట్ లో ఓట్ల కోసం కొంత మంది విమర్శలు చేస్తున్నారు.. సాగర్ నుంచి పాలేరుకు నీళ్లు తెప్పించాను అని ఆయన చెప్పుకొచ్చారు. చేతకాని పనికిరాని మాటలు ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయి.. ఇప్పటికీ మీ బుద్ది మారలేదు.. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బుద్ది చెప్పాల్సిన అవసరం వుంది.. ఒక్కటి రెండు సీట్లు కూడా బీఆర్ఎస్ పార్టీకి రావు.. ధాన్యం అమ్ముకున్న వెంటనే మీకు డబ్బులు వచ్చేలా చేస్తున్నాము.. పంట నష్టం భీమా ప్రభుత్వం చెల్లిస్తుంది.. రెండు లక్షల అప్పు ఈ ప్రభుత్వం తీర్చుతుంది.. మంచినీటికి ఇబ్బంది వున్న మాట నిజమే జాగ్రత్తగా వుండాల్సి వుంది.. నీటిని వృదా చేయకుండా పొదుపుగా వాడాలి.. తుక్కుగుడ సభను విజయవంతం చేయాలి అని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు

# మద్యం కేసులో కవితే అసలు సూత్రధారి

(మొదటి తరువాయి)


చేస్తారని ఈడీ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. కవితకు వ్యతిరేకంగా చాలా ఆధారాలు ఉన్నాయి. దిల్లీ మద్యం కుంభకోణానికి కవితే ప్రణాళిక రచించారు. ఆమె తన ఫోన్ డేటాను డిలీట్ చేశారు. దర్యాప్తులో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. పది ఫోన్లు ఇచ్చినా అన్నీ ఫార్మాట్ చేసే ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన తర్వాత 4 ఫోన్లను కవిత ఫార్మాట్ చేశారు. నిందితులు వందల డిజిటల్ డివైజ్‌లను ధ్వంసం చేశారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని కవిత బెదిరించారు. తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దని బెదిరించారు. ఆమె చిన్న కుమారుడు ఒంటరి కాదు. సోదరుడు, కుటుంబ సభ్యులు తోడుగా ఉన్నారు. కుమారుడి పరీక్షల కోసం మధ్యంతర బెయిల్ అడిగారు. కొన్ని పరీక్షలు ఇప్పటికే పూర్తయ్యాయి అని ఈడీ తెలిపింది. వాదనల అనంతరం రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పును రిజర్వు చేసింది. సోమవారం తీర్పు వెలువరించనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. ఏప్రిల్ 20న రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు వింటామని కోర్టు తెలిపింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఎమ్మెల్సీ కవిత అని ఆరోపించారు. కుమారుడికి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఒక పిటిషన్, మధ్యంతర బెయిల్‌పై ఒక పిటిషన్‌పై విదానలు వినిపిస్తున్నారు అభిషేక్ మను సింఘ్వి. బెయిల్ పిటిషన్‌పై వాదనల సందర్భంగా ఈడీ తన వాదనలు బలంగా వినిపించింది. అవినీతి కార్యకలాపాల్లో ఉన్న మహిళకు బెయిల్ ఇవ్వకూడదని ఈడీ బలంగా వాదించింది. ఒకవేళ బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్ష్యాలను ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలియజేసింది. కవితకు వ్యతిరేకంగా అనేక ఆధారాలు ఉన్నాయని ఈడీ స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్‌ను ప్లాన్ చేసిందే కవిత అని ఆరోపించారు. ఫోన్ డేటా మొత్తాన్ని డిలీట్ చేశారని ఆరోపించారు. తాము అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేదన్నారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారని ఆరోపించారు. అంతేకాదు.. కవితకు వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలను ఈడీ తరపు న్యాయవాది జడ్జికి సమర్పించారు.

# అసలు కథ ముందుంది

(మొదటి తరువాయి)

చెప్పారు.ప్రతిపక్ష ఇండియా కూటమిపై విమర్శలు గుప్పిస్తూ.. రైల్వేలో పేదలకు ఉద్యోగాలు ఇపిస్తానమని భూముల్ని కాజేసే వారు బీహార్ ప్రజలకు ఎప్పటికీ మేలు చేయలేరని మండిపడ్డారు. ప్రస్తుతం బీహార్ రాష్ట్రంలో వందేభారత్ వంటి అధునాతన రైళ్లు తిరుగుతున్నాయని చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ప్రపంచ దృష్టిలో భారత్ బలహీన దేశంగా ఉండేదని, ఇప్పుడు ప్రపంచ నాయకుడిగా ఎదిగిందని మోడీ అన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీ పాలనలో దేశ ప్రతిష్ట మసకబారిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో భారతదేశాన్ని బలహీన, పేద దేశంగా భావించారు. ఈ రోజు ప్రపంచానికి భారత్ దారి చూపించే స్థితికి ఎదిగిందని చెప్పారు.భారత్ ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీలు మాజీ సీఎం, భారతరత్న కర్పూరీ ఠాకూర్‌తో సహా రాష్ట్ర ప్రముఖుల్ని అవమానించాయని ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా హయాంలో 500 ఏళ్ల రామమందిర కల నెరవేరిందని, రామ మందిర నిర్మాణాన్ని ఆపేందుకు కాంగ్రెస్, ఆర్జేడీలు ప్రయత్నించాయని మోడీ ఆరోపించారు.

# కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట




(మొదటి తరువాయి)

కార్యకర్త విష్ణు గుప్తా ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఈ అంశంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపింది. దీనిపై దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ లేదా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోడాతో కూడిన బెంచ్ తెలిపింది. దీంతో జైలు నుంచే బాధ్యతలు నిర్వర్తించే అవకాశం కేజ్రీవాల్‌కు కలిగింది. కాగా ఢిల్లీ సీఎంగా కేజ్రీవాల్‌ను తొలగించాలంటూ పిల్ దాఖలు కావడం ఇది రెండోసారి కావడం గమనార్హం. . సూరజ్ సింగ్ యాదవ్ అనే వ్యక్తి మార్చి28న పిటిషన్ దాఖలు చేయగా దానిని న్యాయస్థానం కొట్టివేసింది.

# జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

(మొదటి తరువాయి)

స్మరించుకున్నారు. అత్యంత పేదరికంలో జన్మించిన జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని పేర్కొన్నారు. జాతీయోద్యమం లో పాల్గొన్న ఆయన రాజ్యాంగ పరిషత్ సభ్యునిగానూ సేవలందించారని, స్వాతంత్ర్యానంతరం తరం తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగానూ సేవలు అందించారని తెలిపారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తు న్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని సీఎం పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తామన్నారు.

# పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముమ్మర పర్యటన

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గురువారం ముమ్మరంగా పర్యటించారు. ఖమ్మం జూబ్లీక్లబ్ ఫంక్షన్ హాల్ లో వేమి శెట్టి నరేష్ కుమార్తె ఓణీ అలంకరణ వేడుకకు హాజరై దీవించారు. జిల్లా కోర్టు సమీపంలో కార్పొరేటర్ సరిపూడి సతీష్, అల్లీ పురంలో రావూరి సైదుబాబు నూతన గృహప్రవేశాలకు ప్రసాద్ రెడ్డి హాజరై.. శుభాకాంక్షలు తెలిపారు. అల్లీపురంలోనే మధ్యాహ్న భోజనం చేశారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సాయి మదీన పెట్రోల్ బంకును ప్రాంభించారు. ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం లో కంట మహేశ్వరాలయంలో యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గోళ్లపాడు లో కూడా స్వామివారి విగ్రహ ప్రతిష్ట వేడుకకు హాజరయ్యారు. ఇంకా గూడూరు పాడు, జాన్ బాధ్ తండా ల్లో వివాహ వేడుకలకు హాజరై.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దమ్మపేట సెంటర్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచార బిజెపి కార్యాలయం ప్రారంభోత్సవం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యాలయం దమ్మపేట సెంటర్లో బిజెపి ఖమ్మం జిల్లా పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద రావు మాట్లాడుతూ దేశంలో బిజెపి హవా నడుస్తోందనీ,యావత్ దేశం మొత్తం మోడీ మూడోసారి ప్రధాని కావాలనీ కోరుతోంది,దేశరక్షణకు మోడీ చిరునామా,రామాలయ నిర్మాణం ఒక్క మోడీ వల్లే సాధ్యమైంది.కాంగ్రెస్ వంద రోజుల పాలనలో పురోగతి లేదు.ఆరు గ్యారెంటీల వంటి అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.ఖమ్మం పార్లమెంట్ సమగ్ర అభివృద్ధికి రూపొందించిన చక్కటి మేనిఫెస్టో ప్రజల్లోకి వెళ్తా,ఖమ్మంలో కాషాయ జెండా ఎగరడం ఖాయం, నాకు ఓటు వేస్తే మోడీజీ కి వేసినట్లే, ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె.వి. రంగా కిరణ్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొత్తగూడెం మాజీ జిల్లా అధ్యక్షులు, బీజేపీ ప్రభారి శ్రీకాంత్, పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, జాయింట్ కన్వీనర్ జిల్లారపు శ్రీనివాసరావు, బిజెపి మాధవి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాసరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నోముల రవి పాల్గొన్నారు.

# భూ దందాల పై మంత్రి తుమ్మలకు ఉపేంద్ర బాయి వినతి


**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**



గత ప్రభుత్వ హయాంలో యద్దేచ్ఛగా భూ దందా కొనసాగించిన కొందరు వ్యక్తులు కొత్త ప్రభుత్వం ఏర్పడినా కూడా తమ దందాను కొనసాగిస్తున్నారని , వీరిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి బుక్యా ఉపేంద్ర , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు మంగళవారం క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్థించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర భాయ్ మాట్లాడుతూ రఘునాథ మండలంలోని ఉదయ నగర్ లో సర్వే నెంబర్ 192 లో పేదలకు కేటాయించిన సుమారు 400 ఇళ్లను అక్కడి సర్పంచ్ సర్పంచ్ భర్త ఉప సర్పంచ్ తో పాటు మరికొందరు , మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతో అధికారులతో కుమ్మక్కై ఒక్కో ప్లాట్ ను సుమారు లక్ష రూపాయలు చొప్పున అమ్ముకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వారు ఇంకా తమ భూ దందాను కొనసాగిస్తున్నారని విమర్శించారు. పేదలకు కేటాయించిన ఆ ప్లాట్ లను వెంటనే స్వాధీన పర్చుకోవడం తోపాటు సర్పంచ్ ఉప సర్పంచ్ మరి కొందరు వ్యక్తులపై క్రిమినల్ తీసుకోవాలని సూచించారు. అలాగే వీరికి సహకరించిన ప్రభుత్వ అధికారుల పాత్ర గురించి విచారణ నిర్వహించి, వారిపై శాఖా పరమైన చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఈ మొత్తం అంశాలను వినతి పత్రంలో పేర్కొన్నామని , ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో మీరు నాని సావిత్రిబాయి పూలే మహిళా సంఘం,సావిత్రి మాత సైన్యం నాయకులు ఝాన్సీ ,లక్ష్మి ,కవిత,చందు , కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# బ్లేడ్లతో కాకతీయ కళాతోరణం

**-ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్**



**తరంగాలు /నడికూడ:**

నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ ఓరుగల్లును పరిపాలించిన కాకతీయ మహారాజుల యొక్క ద్వారము అయిన కాకతీయ కళాతోరణం ను బ్లేడ్లతో అబ్రపరిచే విధంగా తయారు చేసి తన ఆఫీసు రూమ్లో భద్రపరిచినారు. చూసిన వారందరూ చాలా అద్భుతంగా ఉందని కొనియాడారు.

# అంబేద్కర్ జయంతి సందర్బంగా మహా అన్నదానం...



**తరంగాలు/భద్రాద్రి కొత్తగూడెం**

అంబేద్కర్ యువజన సంఘం,దళిత ప్రజా సంఘం ,దళిత మహానాడు సంఘాల ఆధ్వర్యంలో సరోజినీ వృద్ధాశ్రమంలో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. దీనికి అంబేద్కర్ వాదులు ,మేధావులు ఈ నెల 14 వ తారీకు జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ రెండు సంఘాల జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజు, పుట్టి రవి, సత్యం పాల్ రాజ్ తెలిపారు.

# రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే మిమ్ములనే మార్చేస్తాం...



**తరంగాలు న్యూస్ తొర్రూర్...**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంకు చేరుకున్న రాజ్యాంగ రక్షణ యాత్ర సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి డా"బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఈ సందర్భంగా పెద్దఎత్తున్న స్వాగతం పలికిన జిల్లా నాయకులు తొర్రూర్ డివిజన్ మరియు మండల నాయకులు ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్ జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబు రావు తో కలిసి రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ నెత్రుత్వంలో ఈ యాత్ర నిర్వహిస్తున్నామని దేశంలో 400 ఏంపి స్థానాలు గెలిపిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామన్న పాలకులకు బుద్ధి చెప్పి మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని దీనికి బహుజన దళిత గిరిజనులందరూ సహకరించాలని దేశంలో జరుగుతున్న ఫాసిస్టు విధానాన్ని వ్యతిరేకించాలని రాజ్యాంగాన్ని మారుస్తామన్న నాయకులకు బుద్ధి చెప్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహనాడు రాష్ట్ర నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, ,జిల్లా అధ్యక్షులు గుర్రాల లింగయ్య జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్ డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్ మండలఅధ్యక్షులు అనపర్తి నాగేష్ పట్టణ అధ్యక్షులు గార అనిల్ ముఖ్య నాయకులు కొప్పుల శ్రీనివాస్ ఎనమాల అంజయ్య మల్లేష్ గంపల ప్రవీణ్, ఎనమాల రాకేష్ ధర్మయ్య రాయపల్లి రవి నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ నెల్లికుదురు అద్దంకి యువసేన మండల అధ్యక్షులు సంజీవ తదితరులు పాల్గొన్నారు




# చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ఠ నిఘా చర్యలు చేపట్టాలి

**-ఖమ్మం సీపీ సునీల్ దత్, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**



చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ఠ నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, పోలీసు కమీషనర్ సునీల్ దత్ తో కలిసి కల్లూరు మండలం పేరువంచ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ స్టేట్ 'తెలంగాణ-ఏపీ సరిహద్దు' చెక్‌పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. నగదు, మద్యం రవాణా నియంత్రించాలన్నారు. సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌ను నిర్వహించాలన్నారు. చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపీఎస్ పి. మౌనిక, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఏసీపీ రఘు, కల్లూరు మండల తహశీల్దారు సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని బీసీ హాస్టల్ వార్డెన్ల పైన చర్యలు తీసుకోవాలి

**-హాస్టల్లను నిరంతరం పర్యవేక్షించాలి**
**-ఎస్ ఎఫ్ ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధులి**

**తరంగాలు**



విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బీసీ హాస్టల్ వార్డెన్ల పైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి స్వామి గారి వినతిపత్రం అందజేసినారు.. మధు మాట్లాడుతూ.. వార్డెన్లు సమయపాలన పాటించకుండా తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు.తమ ఇష్టమొచ్చిన సమయంలో హాజరు అవుతూ,,కొన్ని సందర్భాలలో హాజరు కాకున్న అంటడెన్స్ వేసుకుంటున్నారని అన్నారు..చాలా మంది వార్డెన్లు దూర ప్రాంతాల నుండి వస్తూ,,వెళ్తున్నారు..తప్ప స్థానికంగా ఉండడం లేదు అన్నారు..అలగే హాస్టలలో నిరంతరం తనిఖీలు నిర్వహించాని కోరారు...విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా,వార్డెన్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గందసిరి జ్యోతి బసు,నాయకులు గుండ్ల రాకేష్,వరుణ్,వినయ్ పాల్గొన్నారు

## ప్రజలను, పాలనను ప్రభుత్వం గాలికి వదిలేసింది

**-మాజీ మంత్రి జగదీష్ రెడ్డి విమర్శలు**



**తరంగాలు -సూర్యాపేట,**

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ (నందికొండ)లో వానరాలు చనిపోయిన డ్రింకింగ్ వాటర్ ట్యాంక్‌ను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలను, పాలనను గాలికి వదిలేసిందన్నారు. ప్రభుత్వం సాగు, తాగు నీటి సమస్యను పరిష్కరించడంలో విఫలమైందని, కోతులు చనిపోయిన వాటర్ టాంక్ నీరు తాగిన వారందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు జగదీష్ రెడ్డి. నాగార్జునసాగర్ ను మున్సిపాలిటీగా చేసి, అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ అని, 2014కు ముందు ఉన్న రోజులు పునరావృతం అవుతున్నాయన్నారు. ఇప్పటికి గ్రామాల్లో తాగునీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు. సాగునీటికి నీళ్లు అందించమంటే కూడా ప్రభుత్వానికి చేతకాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ బయటకి రాగానే ప్రాజెక్టుల నుంచి నీళ్లను వదిలారని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో తాగు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**తరంగాలు /నరసింహుల పేట**

నరసింహులపేట మండలంలోని రెండు దాన్యం ఐకెపి కొనుగోలు కేంద్రాలు వంతలపుల, ముంగిమడుగు డెంకాని కొమరమ్మ,పొడుపు గంటి మంగమ్మ అధ్యక్షతన ఈ రెండు సెంటర్లను తహసిల్దార్ ప్రారంభించినారు. తహసిల్దార్ మాట్లాడుతూ తూకంలో మోసం లేకుండా రైతులకు నాణ్యమైన ధరలకు ఉంచాలని ఉద్దేశంతో కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. అందుకు ప్రభుత్వం ధాన్యానికి మద్దతుగా ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వీరయ్య, సీసీలు బీముడు, సత్యనారాయణ, సమ్మయ్య, నర్సయ్య, అగ్రికల్చర్ ఏఈఓ రామకృష్ణ, వి ఓ ఏ లు శోభ,శశిరేక, ట్యాబ్ ఆపరేటర్ అలవాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిభా పూలే కు భారతరత్న ప్రకటించాలి

**-అంబేద్కర్ యువజన సంఘం టి ఎస్ ఎస్ ఏ డిమాండ్.**



**తరంగాలు //హైదరాబాద్ టౌన్ //**

ఏప్రిల్ 11 న జయంతి సందర్బంగా వాల్ పోస్టర్స్ ఆవిష్కరించిన...అంబేద్కర్ యువ జన సంఘం. తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్. - ఫౌండర్ ప్రెసిడెంట్ కూరెళ్ళ మహేష్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం, యన్ ఆర్ ఐ అధ్యక్షులు వేమూరి అజయ్. మహాత్మజ్యోతిభా పూలే జయంతి ని పురస్కరించుకొని మహనీయుల జయంతి కరపత్రలను వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ ఫౌండర్ ప్రెసిడెంట్ కూరెళ్ళ మహేష్ మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యనారాయణ ఆవిస్కరించారు. అనంతరం మాట్లాడుతూ సంక్షేమ శాఖ కు మంత్రి ని కేటీంచకపోవటం చాలా దారుణం సంక్షేమ హాస్టల్ డైట్ బిల్లులు వెంటనే విడుదల చేసి హాస్టల్స్ ను విద్యార్థులను కాపాడాలని వారు తెలిపినారు మహనీయుల జయంతులను, మార్చి నుండి ఏప్రిల్ 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకోవాలని బహుజనులకి పిలుపు నిచ్చారు. అంబేద్కర్ యూవజన సంఘం తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా మండల గ్రామాలలోనూ పెద్ద ఎత్తున నిర్వహించాలాని తెలిపారు.తోరలో రాష్ట్ర ఫౌండర్ మహేష్ మరియు వేమూరి అజయ్ రాష్ట్ర మంతటా పర్యటించి అన్ని జిల్లా మండల కేంద్ర లలో కరపత్రలను ఆవిష్కరించి రాబోయే రోజులలో పూలే అంబేద్కర్ ల జయంతులను గడప గడపకు తీసుకోని పోవాలని వారు తెలిపారు. విద్యార్థులు ఉద్యోగులు నీరంతరం పూలే అంబెద్కర్ ల చరిత్ర ను ప్రచారం చేయాలని వారు తెలిపారు.

# అందరి వాడు అనిల్ కుమార్

**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

ఐనవోలు పోలీస్ స్టేషన్ ఎస్సై గైకా డి.అనిల్ కుమార్ తన చేతలతో వైవిధ్యం చూపిస్తున్నారు. ఎస్సై గా పోయిన జనవరి లో జరిగిన ఐనవోలు మల్లికార్జున స్వామి మహా జాతరకు రెండు రోజుల ముందే ఛార్జ్ తీసుకున్న అనిల్ కుమార్ ఆ జాతర పట్ల అవగాహన లేకపోయినా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవడంలో అధికారుల సూచన మేరకు ఎలాంటి దొంగతనాలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేశారు.కొద్ది రోజులలోనే తన మార్కు చూపిస్తున్నారు. ఒకప్పుడు పర్వతగిరి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా ఉండే ఆయన తన కష్టంతో అర్చేరి లో గోల్డ్ మెడల్స్ సాధించాడు. అంతేకాకుండా కష్టపడి చదివి ఎస్సైగా ఎన్నిక కాబడ్డాడు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులను సంప్రదించగా వారు ఇలా చెప్పడం జరిగింది""సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితుల సమయాన్ని వృధా చేయకుండా వెంట వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పిస్తున్నారని చెపుతున్నారు. ఒకప్పుడు పోలీస్ స్టేషన్ వద్ద ఎప్పుడు చూసినా జనం ఉండేవారు కానీ అనిల్ ఎస్సై గా ఛార్జ్ తీసుకున్నపటి నుంచి ప్రజలను ఎక్కువసార్లు తిప్పించుకోకుండా వెంట వెంటనే సమస్యలను పరిష్కరిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజల మన్ననలు పొందుతుండడం గమనార్హం. ఫ్రెండ్లీ



పోలీసింగ్ కు మారుపేరుగా మారుతూ అదే విధంగా నేరం చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం పలువురుని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మంచి వాళ్లకు మంచి వానిగాను చెడ్డ వాళ్లకు చెడ్డవాడు గాను ఉంటూ నిరంతరం పోలీస్ స్టేషన్ లోనే ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని ప్రజలు అనుకుంటున్నారు.

అంతేకాకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారిపై ఉక్కు పాదం మోపి ట్రాక్టర్లు మరియు టిప్పర్లు సీజ్ చేయడమే కాకుండా అయినవోలు మండల చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి రాత్రిళ్ళు మరో అక్రమంగా తరలించే వారి పట్ల కూడా కఠినంగా వ్యవహరిస్తూ వాహనాలను సీజ్ చేస్తుండడం ఒకరకంగా తప్పులు చేసే వారి గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని చెప్పకనే చెప్పుకుంటున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాలలో ఉన్నటువంటి బెల్ట్ షాపుల మీద మెరుపు దాడులు చేస్తూ అక్రమంగా దాచిపెట్టిన మద్యాన్ని పట్టుకుంటూ ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకొస్తున్నాడు. తాను వచ్చిన తర్వాత పోలీసులు అన్ని రకాలుగా అన్ని అంశాలలో సహాయకారిగా ఉంటూ ప్రజల యొక్క క్షేమం కోసం పనిచేస్తారని నిరూపించారు. అంతేకాకుండా స్టేషన్లో ఉన్న సిబ్బంది కూడా బాధితుల నుంచి ఫిర్యాదులు సేకరించి వెంట వెంటనే చర్యలు తీసుకోవడం శుభసూచకమని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా రాత్రుళ్ళు గ్రామాలలో పెట్రోలింగ్ చేస్తూ యువత ఎటువంటి చెడు కార్యక్రమాలకు పాల్గొనకుండా అలాగే దొంగతనాలు జరగకుండా తనదైన శైలిలో పెట్రోలింగ్ చేస్తున్నాడు. అలాంటివాడు మండలానికి ఎస్సైగా రావడం చాలా మంచి జరిగిందని అయినవోలు మండల ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.

# మోడిఫైడ్ సైలెన్సర్లపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్

**-వింత శబ్దకాలుష్యం కలిగించే 79 సైలెన్సర్లు తొలగింపు**
**-ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం ట్రాఫిక్**

ద్విచక్ర వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన వారిపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కొందరు యువత ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి.. అధిక శబ్దం వచ్చే వాటిని అమర్చుతున్నారని, దీని వల్ల విపరీతమైన ధ్వని కాలుష్యం ఏర్పడడంతో పాటు.. ప్రజలు భయభ్రంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలు ఫిర్యాదు వస్తున్నాయని అన్నారు. మరి కొందరు వాహనాల హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు సిద్ధమైందని అన్నారు. మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ. 1,000 జరిమానా విధిస్తున్నామని, ఇకపై ధ్వని కాలుష్యాన్ని కల్గించే వాహనాన్ని సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ముందుగా సంబంధిత వాహనానికి ఉన్న మోడిఫైడ్ సైలన్సర్ను తొలగించి, జరిమానా వేసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తొలగించిన సైలెన్సర్ల స్థానంలో ఆ సంస్థ ఇచ్చిన పొగగొట్టాలని అమర్చాలని సూచిస్తున్నామని పెర్కొన్నారు. ఈ డ్రైవ్ల ఇంకా కొనసాగుతాయని నిబంధనలు అతిక్రమించి తరచూ ఇలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి, సాగర్ పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**- మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్**

**తరంగాలు /మహబూబాబాద్**



ఇనుగుర్తి మండల కేంద్రంలో పిరిల మందిరం, మజీద్ లో హుసేన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అల్లాను కోరారు. భారతదేశంలో రాహుల్ గాంధీ గారు అన్ని మతాలను కులాలను ఏకం చేస్తూ భారతదేశం మొత్తం తిరుగుతూ న్యాయ యాత్రల చేస్తూ బిజెపి యొక్క వైఖరిని ఎండగడుతు కావాలని బిజెపి కక్షపూరిత రాజకీయాలు చేస్తూ కులాలకు వర్గాలకు మతాలకు మధ్య చిచ్చు పెడుతూ భయంకరమైన వాతావరణం నెలకొల్పుతోందని ధ్వజమెత్తారు, వాళ్ళ సొంత రాజకీయాల అవసరాల కోసం వీళ్ళ జీవితాలను నాశనం చేస్తున్నారని వండిపడ్డారు ముస్లిం సోదరుల కమ్యూనిటీ సమస్యలను దిశలవారీగా కచ్చితంగా పరిష్కరిస్తానని ఎంపీ ఎలక్షన్స్ తరువాత వినతిపత్రం ద్వారా అందజేయాలని వారికి సూచించారు

అనంతరం ముస్లిం సోదరులు వారికి సన్మానించారు...

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రేణులు, యూత్ నాయకులు



# బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

రానున్న లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి భారీ మెజార్టీయే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పిలుపునిచ్చారు. గురువారం సత్తుపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సత్తుపల్లిలో అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ వీరంరాజు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా మాజీ అధ్యక్షులు స్వర్గీయ దారపునేని కోటేశ్వరరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ కార్యకర్తలు బూత్ ల వారీగా ఒక్కొక్కరు వంద ఓట్లను సమకూర్చేందుకు కష్టపడి పనిచేయాలని సూచించారు. బిజెపి పార్టీ సంస్థ గత నిర్మాణం జరిగేలా ప్రతి నాయకుడు,కార్యకర్త పాటుపడాలని రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపుకి, అనుసరించాల్సిన విధివిధానాలపై, కేంద్ర ప్రభుత్వపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, బూత్ స్థాయి నాయకులు కృషి చేయాలని అన్నారు. ప్రధాని మోడీ నాయకత్వం లో గడిచిన 10 ఏళ్ళ లో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఖమ్మం పార్లమెంట్ కి 12000 కోట్ల రూపాయలను అభివృద్ధి మరియు వివిధ పథకాల కోసం ఖర్చు చేయడం



జరిగిందన్నారు. వ్యవసాయ , పారిశ్రామిక రంగాల్లో ఖమ్మం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయోధ్య నుండి భద్రాచలం వరకు అధ్యాత్మిక కారిడర్ కోసం మోడీ కి ప్రతిపాదిస్తాం అన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, 500 ఏళ్లుగా ఎదురుచూస్తున్న రామమందిర నిర్మాణం, 375 ఆర్టికల్ రద్దు చేసి కాశ్మీర్ భారతదేశంలో కలిపిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోదీకే దక్కుతుందని అన్నారు. బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ కార్యకర్తలు గ్రామస్థాయిలో విస్తృతంగా భారతీయ జనతా పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామాల్లో, ప్రజల్లో చర్చించి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి శ్రీకాంత్, పార్లమెంటు కన్వీనర్, నంబూరు రామలింగేశ్వర రావు, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ని వీరంరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, పర్సా రాంబాబు, బొర్రా నరసింహారావు, ఆచంట నాగస్వామి, ఆపద రామారావు, పుల్లారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు గొల్లముడు శ్రీను, కొలిగపోగు వెంకటేశ్వర్లు, ముత్తారావు, టిడిపి రాష్ట్ర నాయకులు పారుపల్లి సురేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మత సమరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

## -డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



**తరంగాలు /డోర్నకల్**



పవిత్రమైన రంజాన్ మాస్టర్ సందర్భంగా స్థానిక డోర్నకల్ మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మనవాళ్ళకి అందించే పండుగ అనే తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు ఉపవాస క్రమశిక్షణ ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలతో పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని కోరారు . ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు వారికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండలా నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు యూత్ నాయకులు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# ఓటు మనకు బారం కాదు బాధ్యత




**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**

దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. గురువారం ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ మరియు సెక్స్ వర్కర్లకు ఓటు అవగాహన ర్యాలీని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి జండా ఊపి ప్రారంభించారు. ఓటు మనకు భారం కాదు బాధ్యత అనే నినాదంతో ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు సాగింది.ఈ కార్యక్రమంలో వృద్ధులు, దివ్యాంగులు, అంగన్వాడీ టీచర్లు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు, 80 ఏళ్ల వయసు పైబడిన




వృద్ధులు, పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే వీలు కల్పించిందని చెప్పారు. అందుకు అర్హత ఉన్న వారంతా '12 డి' ఫారం నింపాలని తెలిపారు. ఇందుకు ప్రభుత్వ అధికారులు, బిఎల్వోలు సహకరిస్తారని తెలిపారు. జిల్లా లో ఉన్న ఓటర్లు తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకుని తద్వారా మిగతా ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించాలని సూచించారు.ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద వయోవృద్ధులు, వికలాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి అసౌకర్యం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన మహిళా సంక్షేమ అధికారి వేల్పుల విజేతను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, చైల్డ్ వెల్ఫేర్ జిల్లా అధికారిణి వేల్పుల విజేత, టీవీపీఎస్, జి సతీష్, ఎం ప్రవీణ్, ఖాదర్ భాబా, నగేష్, చాంద్ పాషా, రాజయ్య, కాసిం, ఐసిడిఎస్ అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# ఆగివున్న లారీని ఢీకొన్న ఆటో

## -ప్రమాదంలో ఇద్దరు వ్యక్తుల మృతి


**తరంగాలు-సూర్యాపేట**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొట్టగా, దాన్ని మరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు మృతి చెందగా, మరో 20 మంది వరకు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృత దేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

# కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు

## -ఆంధ్ర వలసదారులు ఏదేచ్ఛగా కబ్జా



**తరంగాలు ములుగు/హన్మకొండ ప్రతినిది**



ఐటీడీఏ అంటేనే గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్పడిన సంస్థ అలాంటిది ఏటూరు నాగారం క్రాస్ రోడ్డు లోని ఐటిడిఏ ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 210 లో ఉన్న ప్రభుత్వ స్థలాలను కొందరు ఆంధ్రావలస దారులు యదేచ్ఛగా కబ్జాలు చేసి ఆక్రమించుకున్నారు.ఎంతో విలువైన ఈ స్థలాల్లో మొదట టీ స్టాళ్ళు,పాన్ షాప్ ల పేరుతో మొదటగా చిన్న చిన్న డబ్బాలు ఏర్పాటు చేసుకొని నెమ్మదిగా స్థానిక ప్రజలు,ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఇదే అదునుగా అట్టి స్థలాలను కబ్జా చేసి షెడ్యూలను నిర్మించి ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారు.అధికారుల అలసత్వంతోనే ఇలాంటి కబ్జాలు జరుగుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు.తమకు చెందాల్సిన స్థలాలను చాలా వరకు కబ్జా చేసి ఆక్రమించినా ప్రభుత్వ అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు.కళ్ళ ముందు ఇంత జరుగుతున్నా ఎందుకు మౌనంగా ఉన్నారు అనేది వేయి నోళ్ళ ప్రశ్నగా మిగిలింది.స్థానిక ప్రజలకు,ఆదివాసీలకు గృహ నిర్మాణాలకు ఒక గుంట భూమి మాత్రం ఉంటే చాలు అనుకునే ఈ రోజుల్లో,వందల వేల గజాల స్థలాలను కబ్జాలు చేసి ఆక్రమించుకున్నారు.ఇలాంటి కబ్జాలకు పాల్పడిన వారిపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్న అధికారులు లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు అలసత్వం మాని ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న కబ్జాదారుల నుండి భూములను స్వాధీనం చేసుకొని స్థానిక ప్రజలకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

## -జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

జిల్లాలో త్రాగునీటి సరఫరాకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో త్రాగునీటి సరఫరాపై ఇర్రిగేషన్, ఆర్డబ్ల్యుఎస్, విద్యుత్, ఎంపిడిఓ లు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు రోజువారి గ్రామాల సందర్శన చేయాలన్నారు. స్థానిక ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులతో త్రాగునీటి సమస్యలపై చర్చించి, ఎక్కడైనా సమస్యలు ఉన్నచో, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి సరఫరాలో లీకేజీలు గుర్తిస్తే, వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చి, వెంటనే నియంత్రించాలన్నారు. ఆర్డబ్ల్యుఎస్ ఏఇ లు మండల స్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట వ్యవసాయ బావులు,



స్థానిక నీటి వనరులు అద్దెకు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలకు చెందిన 600 వాటర్ ట్యాకర్లు అందుబాటులో ఉన్నట్లు, నీటి సరఫరా కు వీటిని అవసరమున్నచోట వినియోగించాలన్నారు. ఓహెచ్ఎస్ఆర్ లు శుభ్రపరచి, క్లోరినేషన్ చేయాలని, త్రాగునీరు సరఫరాపై నే కాక, శుద్ధమైన, సురక్షితమైన నీటి సరఫరాపై దృష్టి పెట్టాలన్నారు. గ్రిడ్ లో కావాల్సిన సామాగ్రి స్టాక్ పెట్టుకోవాలని, సామాగ్రి లేక నీటి సరఫరాపై అడ్డంకులు కలగకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతమున్న బోర్లు ఫ్లషింగ్ చేసుకోవడం, పనిచేయని వాటి మరమ్మతులు చేయడం వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎక్కడ త్రాగునీటి సరఫరాపై ఫిర్యాదు అందిన అధికారులు వెంటనే స్పందించి, పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. సమీక్ష లో మండలం వారిగా త్రాగునీటి వనరులు, సరఫరా, సమస్యలు, పరిష్కారం పై కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాను జైల్లో ఉన్న ఢిల్లీ ప్రజలు ఎలాంటి కష్టాలు పడకూడదు

**తరంగాలు న్యూఢిల్లీ,**

ప్రస్తుతం జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తాజాగా తన సందేశాన్ని ఆయన భార్య సునీత కేజ్రీవాల్ గురువారం ఢిల్లీ సీఎం నుంచి వచ్చిన సందేశాన్ని ఆప్ ఎమ్మెల్యేలకు వినిపించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన ఎమ్మెల్యేలందరికీ ఓ సందేశం పంపారు. తాను జైల్లో ఉన్నాను కాబట్టి.. ఢిల్లీ రాష్ట్ర ప్రజలు ఎలాంటి కష్టాలు పడకూడదని., అందుకని రాష్ట్రంలోని ప్రతి ఎమ్మెల్యే ప్రతిరోజూ తమ ప్రాంతానికి వెళ్లి అక్కడి ప్రజల సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించాలని కోరాడు. ఎమ్మెల్యేలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి., వారికి ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని సోషల్ మీడియా లో ఢిల్లీ సీఎం సందేశాన్ని భార్య సునీతా కేజ్రీవాల్ చెప్పారు. అంతేకాకుండా., కేవలం ప్రభుత్వ సంబంధిత సమస్యలను పరిష్కరించడం మాత్రమే కాక., ప్రజలు ఎదుర్కొంటున్న మరేమైనా సమస్యలను కూడా పరిష్కరించేందుకు ప్రయత్నించాలని ఆయన కొరారు. ఢిల్లీలో ఉన్న 2 కోట్ల మంది ప్రజలు నా కుటుంబం, నా కుటుంబంలో ఎవరూ ఏ కారణం చేతనైనా అసంతృప్తి చెందకూడదని కోరుకుంటున్నట్లు ఆవిడ తెలిపింది. ప్రతి ఒక్కరినీ దేవుడు ఆశీర్వదిస్తాడు, జై హింద్.. అంటూ సునీతా కేజ్రీవాల్ ఎక్స్ ఖాతాలో ఢిల్లీ ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించింది.ఇక మరోవైపు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ 6 నెలల తర్వాత., తీహార్ జైలు నుంచి బయటకు రాగా, సునీతా కేజ్రీవాల్ ను ఆమె నివాసంలో కలిసిన తర్వాత ఈ ప్రకటన రావడం అందరిని ఆలోచింపచేసేలా ఉంది. ఎంపీ సంజయ్ సింగ్ ను మనీలాండరింగ్ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ కస్టడీ కింద తీహార్ జైలులోనే ఉండాల్సి వస్తుంది.

# రెవెన్యూ అధికారుల కాలయాపన ఎందుకు...?





**తరంగాలు/కేసముద్రం/**

కేసముద్రం మండలం కేసముద్రం విలేజ్ శివారు సర్వేనెంబర్ 399 అసైన్డ్ భూమి 2008 సంవత్సరంలో ఇంటి స్థల నివాస పట్టాలు 36 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.అందులో 2016 సంవత్సరం వరకు ఐదుగురే ఇల్లు నిర్మించుకొని అందులో నివసిస్తున్నారని. మిగతా వారికి ఇంతకుముందే ఇండ్లు మరియు ఇంటి స్థలాలు ఉన్నందున కావున వారు ఎటువంటి నిర్మాణాలు చేపట్టలేదని. వారికి కేటాయించి సంవత్సరాలు గడుస్తుందని మూడు సంవత్సరాల లోపు అట్టి ఇంటి స్థలంలో వారు ఎటువంటి నిర్మాణాలు చేయయక పొగ అందులో కొందరు తమకు కేటాయించిన ఇంటి స్థలమును అమ్మకాలు జరుపుతున్నారని, స్థానికంగా నివసించే ఒక వ్యక్తి ఇట్టి విషయంలో తెలంగాణ లోకాయుక్తను ఆశ్రయించగా 2016 వరకు ఎటువంటి నిర్మాణాలు చేయని వారి పట్టా రద్దుపరిచి అట్టి ఇంటి స్థలమును ఇంటి స్థలము లేని నిరుపేద వారికి పంపిణీ చేయవలసిందిగా తెలంగాణ రాష్ట్ర లోకయుక్త జస్టిస్ సుభాష్యన్ రెడ్డి ఆర్డర్ కాపీ జారీ చేయడం జరిగిందనీ. ఆ తరువాత గవర్నమెంట్ పాలసీ ప్రకారం 2023 సంవత్సరంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గత ప్రభుత్వము అసైన్డ్ కమిటీ వేసి కేసముద్రం విలేజి గ్రామంతో పాటుగా కేసముద్రం స్టేషన్, భూక్యరాం తండా మరియు తాళ్లపూసంపల్లి గ్రామానికి చెందిన 45 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలములు నివాస పట్టా మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మరియు ఎంపీపీ జడ్పిటిసి, స్థానిక సర్పంచులు కేసముద్రం మండల ఎమ్మార్వో అందరి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగిందని. ఆ తరువాత లబ్ధిదారులు గృహలక్ష్మి లో భాగంగా ఇల్లు నిర్మించుకుందామని కొన్ని రోజులు అగడం జరిగిందని. ఆ తరువాత తెలంగాణలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎలక్షన్లో గత ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం జరిగింది. ఆ తరువాత లబ్ధిదారులు కేసముద్రం ఎమ్మార్వో కు తమకు స్థలములు కేటాయించి హద్దులు నిర్ణయించగలరు అని దరఖాస్తు పెట్టుకోగా వారికి స్థలము కేటాయించి హద్దులను నిర్ణయించడం జరిగింది. వారికి కేటాయించిన ఇంటి స్థలంలో కొందరు లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కొరకు కొందరు చదును చేసుకుని మొరంబోసుకోగా మరికొందరు ముగ్గు పోయించుకుని పునాది తీయించుకున్నారు. అందులో ఒక లబ్ధి దారుడు లకావత్ సంధ్య భర్త నరేష్ అనే వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం ఇసుక, కంకర ఐరన్ మరియు లేబర్, మేస్త్రి మాట్లాడుకుని పని ప్రారంభించగా ఎటువంటి కారణం తెలుపకుండా కేసముద్రం ఎమ్మార్వో ఆర్ఐ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ ను పంపించి ఇంటి నిర్మాణమును ఆపడం జరిగిందని బాధిత లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం చేపట్టిన లబ్ధిదారుడికి దాదాపుగా లక్ష రూపాయల నష్టం జరిగిందని తెలుపుతున్నారు. ఇదంతా గతంలో లబ్ధి పొంది ఎటువంటి నిర్మాణం చేయకుండా తెలంగాణ రాష్ట్ర లోకయుక్త ద్వారా రద్దు పరచబడిన లబ్ధిదారులు స్థానిక కొత్తగా లబ్ధి పొందిన లబ్ధిదారుల ఇంటి నిర్మాణం చేయకుండా అడ్డుపడ్డామని గుసగుసలు పెడుతున్నారనీ లబ్ధిదారులు తెలుపుతున్నారు. ఇట్టి ఇంటి స్థలం విషయంలో స్థానిక రాజకీయ నాయకులు ఒకరు అధికారులకు ఫోన్ చేసి ఇంటి నిర్మాణాన్ని అడ్డుకున్నారని లబ్ధిదారులు తెలియజేస్తున్నారు. ఇట్టి విషయంలో కొత్తవారికి పట్టాలు పంపిణీ చేసిన అధికారి ఇంటి నిర్మాణంలో ఆపడంలో మతలాబ్ ఏంటో అర్థం కావడం లేదని. పంపిణీ చేసిన అధికారే అండగా నిలబడి ఇంటి నిర్మాణం చేసుకునే వారికి సాగర్ ఇంచాల్సింది ఉండగా వారి నిర్మాణాలు ఆపడంలో అంతర్యం ఏమిటి? అవి లబ్ధిదారులు మొరపెట్టుకుంటున్నారు. ఆ తర్వాత లబ్ధిదారులు చాలాసార్లు ధర్నాలు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయినా ఎటువంటి స్పందన లేదని. చివరగా కేసముద్రం మండల ఎమ్మార్వోకు మరియు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కు తెలంగాణ రాష్ట్ర లోకాయుక్తను లబ్ధిదారులు ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడికి గురి కాకుండా ఈ నిరుపేద ప్రజల ఉన్కు పంపిణీ చేసిన ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణం జరిగేలా చూడాలని ఇంటి నిర్మాణ పట్టా పొందిన లబ్ధిదారులు వేడుకుంటున్నారని తెలిపారు.

# పోలీసులు అప్రమత్తతో విధులు నిర్వహించాలి

-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సిబ్బంది అప్రమత్తతో విధులు నిర్వహించాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లల్లో విధులు నిర్వహిస్తున్న బ్లూకోల్ట్ సిబ్బందితో పాటు సెక్టార్ విభాగం ఎస్ ఐ లతో వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా బ్లూకోల్ట్స్ సిబ్బంది నిర్వహించిన విధులపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పరిశీలించడంతో పాటు వారికి అప్పగించిన విధులు నిర్వహిస్తున్న తీరుతెన్నులపై పోలీస్ కమిషనర్ ఆరా తీసారు.ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదురావడంతో క్షణాల్లో స్పందించాల్సిన బాధ్యత బ్లూకోల్ట్స్ సిబ్బందిపై వుందని వచ్చిన ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో నీజాయితో దర్యాప్తు చేసి స్టేషన్ అధికారికి పూర్తి నివేదిక అందజేయడం ద్వారా బాధితులకు తగు న్యాయం కలుగుతుందని. తద్వారా ప్రజలకు పోలీసులపై గౌరవం పెరుగుతుందని బ్లూకోల్ట్స్ సిబ్బంది తమ పరిధిలో ముందస్తూ సమాచారాన్ని సేకరించాల్సి వుంటుందని. ఇలాంటి ముందస్తూ సమాచారం అధికారులకు చేరవేయడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు శాంతి భద్రతలను పరిరక్షించుకోవచ్చని. ముఖ్యంగా త్వరలో జరగబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకోని నిబద్దతతో విధులు నిర్వహించాల్సి వుంటుందని,సిబ్బంది పనితీరుపై అధికారుల దృష్టి వుంటుందని తెలియజేసారు. ఈ సమావేశంలో పరిపాలన అదనపు డిసిపి రవి, ఏసిపిలు జితేందర్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి, ఇన్స్‌స్పెక్టర్ సంతోష్, శ్రీనివాస్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.



# ఘనంగా ఓదెలు ఉద్యోగ విరమణ అభినందన సభ..



**తరంగాలు/కేసముద్రం/**

వృత్తినిబద్ధతతో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు వేల్పుల ఓదెలు పలువురికి మార్గదర్శకుడు అని పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ అన్నారు. కేసముద్రం మండలంలోని బోడగుట్ట తండ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయు డిగా విధులు నిర్వహించిన వేల్పుల ఓదేలు ఉద్యోగ విరమణ అభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమం పాఠశాల హెచ్ఎం డివి రమణ అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ...ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది సహజమని అన్నారు. విద్యార్థులను ఉన్నతులుగా ఉపాధ్యాయుడు ఓదెలు పిల్లలు, తల్లిదండ్రుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ సందర్భంగా వేల్పుల ఓదెలు దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాపాక యాకయ్య,గుగులోత్ హల్య నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు పెనుగొండ ప్రవీణ్, పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు బీరం జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపాల శ్రీధర్,రౌతు లక్ష్మీనారాయణ,పత్తి వీరస్వామి,వట్నాల సత్యనారాయణ, పారుపల్లి ఉమేశ్వర్ వొడపల్లి లక్ష్మణ్, భాస్కర్ సురేష్ నాయుడు, సురేష్ ప్రవీణ్,రాగి సోమ నరసయ్య చారి, శ్రీశైలం, చిలుక నాగయ్య,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# సీతక్క ఇలాకాలో ఇసుక మాఫియా దందా

**-అనుమతులు గోరంత అక్రమాలు కొండంత**
**-అయ్యవారి పేటలో ఇష్టారాజ్యంగా ఇసుక మాఫియా**
**-అనుమతికి మించి ఇసుక డంపింగ్ నిబంధనలకు పాతర...**
**-పరిమితికి మించి ఇసుక డంపింగ్ సొసైటి పేరుతో అనుమతులు**
**-పేరుకు మాత్రం ఆదివాసులది దోపిడి మొత్తం రాజులదే**
**-రేయింబవళ్లు ఇసుక రవాణా ధ్వంసమవుతున్న రోడ్లు**
**-ఇసుక మాఫియా గుప్పిట్లో టీఎస్ ఎండిసి పి ఓ రెవెన్యూ అధికారులు**
**-అంతరించి పోతున్నా భుగార్భా జలాలు**
**-అక్రమాలకు కళ్లు మూసుకుని సహకరిస్తున్నా టిఎస్ ఎమ్డిసి పిఓ మౌనం..!**

**తరంగాలు ములుగు /వరంగల్ ప్రతినిది**

పరిమితికి మించి జరిగిన ఇసుక తవ్వకమంతా కూడా బహిరంగ మార్కెట్లో అమ్మకానికి వెళ్లినట్లుగా ఆరోపిస్తున్నారు.తరలించి మొత్తంగా లూటీ చేశారని సమాచారం. అనుమతుల మాటున కోట్ల విలువ చేసే ఇసుక మాయం చేసినా...మైనింగ్.రెవెన్యూ అధికారు లకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెళ్లినా సంబంధిత శాఖల అధికారుల్లో మాత్రం చలనం లేకపోవడం గమనార్హం.






ఇసుక మాఫియా గుప్పిట్లో చిక్కుకున్న అధికారులు అక్రమాలను ప్రశ్నించేందుకు అడ్డుకునేందుకు కాలు కదపడం లేదు నోరు మెదపడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆదివాసుల సొసైటి లు గుల్లవడానికి కారణమైన లీజుదారుడితో సహకరించిన అధికారులపై విచారణ జరిపించాలని ఆదివాసుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ విషయంలో దృష్టి సారిస్తే అయ్యవారి పేటలో ఇసుక మాఫియా వెనుక ఉన్న అక్రమాలు వెలుగులోకి వస్తాయని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం గోదావరి నుంచి పగటి సమయంలో కూలీలను పెట్టి ట్రాక్టర్లకు లోడ్ చేయించి ఇసుక ఒడ్డుకు (డంపింగ్ పాయింట్ వద్దకు చేర్చాల్సి ఉండగా,సదరు రేజింగ్ కాంట్రాక్టర్ గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి రాత్రివేళ మీడియా మిత్రులు ఊరిలోకి రాకుండా గ్రామ పొలిమే రల్లో తన టీము కాపలా పెట్టి డైరెక్టుగా జేసీబీలను గోదావరిలోకి దించి టిప్పర్ల ద్వారా ఇసుక ఒడ్డుకు చేర్చుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆక్రమం విషయమై మీడియా వారు అయ్యవారిపేట ఇసుక ర్యాంపు కమిటీ వారిని ప్రశ్నిస్తే అసహనానికి గురై అలాంటిది ఏమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేసి అక్కడ అంతా మా ఇష్టం అన్నట్లుగా ప్రవర్తించడం చూపరుల్లో ఆలోచన రేకెత్తించింది. అక్రమార్కులకు వత్తాసు పలికే మీడియా అక్కడి నుంచి జారుకోవడం కొసమెరుపు.




# రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)

కొలువుదీరగానే డిసెంబర్ 9న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీ అటకెక్కినట్లేనా అని ప్రశ్నించారు. రైతులకు పెట్టుబడి సాయంగా కొత్త రుణాలు కావాలంటే, పాత అప్పు చెల్లించాల్సిందేనని బెదిరిస్తున్నారని.. రైతుల మెడపై కత్తి పెట్టి మరీ వేధిస్తూ బ్యాంకర్లు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అయ్యా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మీకు డిసెంబర్ 9 గుర్తుందా? లేదా? అని నిలదీశారు. అధికారం మత్తులో మునిగి, ప్రతిపక్ష ఎమ్మెల్యేల కొనుగోలులో పడి ఆ తేదీ, రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ



మరిచిపోయారా? అని ప్రశ్నించారు. అధికారం దక్కగానే ప్రజలకిచ్చిన హామీలన్నీ 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, వాటిని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో అన్నదాతల ఆగ్రహానికి మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు

# అవినాశ్ ముందస్తు బెయిల్ రద్దు చేయాలి: సిబిఐ

**తరంగాలు-హైదరాబాద్**

అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోరుతూ.. వివేకా హత్యకేసులో అప్రూవర్ దస్తగిరి వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సీబీఐ గురువారం కౌంటరు దాఖలు చేసింది. వైఎస్ అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ రద్దు చేయాలని సీబీఐ కోరింది. హైకోర్టు విధించిన బెయిల్ షరతులు ఆయన ఉల్లంఘించారని తెలిపింది. అవినాష్‌రెడ్డి, ఇతర నిందితులు అత్యంత ప్రభావితం చేసే వ్యక్తులు. నిందితులు ఇప్పటికే పలువురు సాక్షులను ప్రభావితం చేశారు. వివేకా హత్యకేసులో దస్తగిరి కీలక సాక్షి, అప్రూవర్. అతనితో పాటు కుటుంబ సభ్యులనూ నిందితులు బెదిరిస్తున్నట్లు దస్తగిరి చెబుతున్నారు. బెదిరింపులు, ప్రలోభాల నుంచి దస్తగిరి, ఇతర సాక్షులను కాపాడాలంటే అవినాష్ బెయిల్ రద్దు చేయాలి‘ అని సీబీఐ కోరింది.



## మరో రెండు స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన

**-అవనగిడ్డ నుంచి మండలికి చోటు**
**-రైల్వేకోడూరులో యనమల స్థానంలో అరవ శ్రీధర్ ఎంపిక**

**తరంగాలు-అమరావతి**



ఎన్నికలు దగ్గరపడుతుంటంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొన్ఇన స్థానాల్లో మార్పులు చేర్పులు చేపట్టారు. తాజాగా తన పార్టీ నుంచి పోటీ చేయనున్న మరో ఇద్దరు అభ్యర్థుల పేర్లను ఖరారు చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్ పేరును ప్రకటించారు. అలాగే రైల్వే కోడూరు అభ్యర్థిగా అరవ శ్రీధర్‌ను ఎంపిక చేశారు. వీరిద్ది ఎంపికపై పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. వీరి ఎంపికను ధృవీకరిస్తూ జనసేన అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే, రైల్వే కోడూరు స్థానానికి ఇప్పటికే యనమల భాస్కరరావు పేరును ప్రకటించారు. ఈయన అభ్యర్థిత్వంపై సర్వే నిర్వహించగా.. వ్యతిరేక ఫలితాలు వచ్చాయి. దాంతో అభ్యర్థి పేరును మార్చేశారు. భాస్కరరావు స్థానంలో అరవ శ్రీధర్‌ను ఎంచుకున్నారు. కాగా, మిగిలిపోయిన పాలకొండ అసెంబ్లీ స్థానానికి ఒకటి రెండు రోజుల్లో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందని జనసేన నాయకులు చెబుతున్నారు. అభ్యర్థిపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలను సేకరిస్తున్నారని, దాదాపు ఒక నిర్ణయానికి వచ్చేశారని అంటున్నారు. వీలైనంత త్వరగా పాలకొండ అభ్యర్థిని ప్రకటించేందుకు పార్టీ చీఫ్ సిద్ధంగా ఉన్నట్లు నేతలు చెబుతున్నారు. జనసేన, బీజేపీ, టీడీపీ పొత్తులో భాగంగా ఏపీలో 21 అసెంబ్లీ స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఒక్క స్థానానికి మినహా మిగిలిన అన్ని స్థానాలకు అభ్యర్థులను జనసేన ప్రకటించింది.

## 15వతేదీకి ఎస్ఏ-2 పరీక్షల వాయిదా

(మొదటి తరువాయి)

**నిర్వహించనున్నారు. అనంతరం స్కూళ్లకు వేసవి సెలవులు** ప్రకటించనున్నారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు ఉదయం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. 8వ తరగతికి ఉదయం 9 నుంచి 11:45 గంటల వరకు, 9వ తరగతికి ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఎస్ఏ-2 పరీక్షల వాయిదాను డీఈవోలు, స్కూళ్ల ప్రిన్సిపల్స్, విద్యార్థులు గమనించాలని అధికారులు సూచించారు.

## రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ప్రమాణం

**-అభినందించిన ఖర్గే తదిరు నేతలు**

**తరంగాలు -న్యూఢిల్లీ,**



రాజ్యసభ సభ్యురాలిగా సోనియా గాంధీ ప్రమాణం చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌కడ ప్రమాణం చేయించారు. ఇన్నాళు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ సారి లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్నారు. వయసు రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ తరవాత ఆమెని కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎంపిక చేసింది. 77 ఏళ్ల వయసులో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం కష్టమని భావించిన ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. యూపీలోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ ఎంపీగా ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్‌కి ఈ నియోజకవర్గం కంచుకోటలాంటిది. అయితే...ఈ సారి ఇక్కడ ఎవరిని బరిలోకి దింపాలన్న తర్జనభర్జన కొనసాగుతోంది. కాంగ్రెస్‌కి సొంతమైన ఈ నియోజకవర్గంలో ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉంది బీజేపీ. లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో కాంగ్రెస్‌కి వచ్చిన ఒకే ఒక సీటు రాయ్‌బరేలి మాత్రమే. ఇప్పుడు అది కూడా దక్కకుండా పోతుందేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోనియా ప్రమాణ స్వీకారంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఆమె కొత్త ప్రయాణం సాఫీగా సాగిపోవాలని కోరుకుంటున్నట్టు వెల్లడించారు. పార్టీ పార్లమెంటరీ వ్యవహారాల గురించి ఆమె విలువైన సలహాలు ఇస్తారని విశ్వసిస్తున్నట్టు తెలిపారు. లోక్‌సభ సభ్యురాలిగా దాదాపు 25 ఏళ్ల పాటు సేవలందించినట్టు గుర్తు చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు,కాంగ్రెస్

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన**
**-ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్**



**తరంగాలు / డోర్నకల్**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలోని జైన్ భవనంలో ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ రాంచందర్ నాయక్ గారి సమక్షంలో డోర్నకల్ మండలం నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ రాంచందర్ నాయక్ గెలిచిన వంద రోజుల్లోనే చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.డోర్నకల్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో డాక్టర్ రాంచందర్ నాయక్ గారిని గెలిపించినట్టుగానే ఎంపీ ఎలక్షన్స్ లో భారీ మెజార్టీ ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థి పోరీక బలరాం నాయక్ గారిని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి.కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటిలింగం, టీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ల,




తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ గారు,డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసం శేఖర్, సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి గారు,డోర్నకల్ పట్టణ అధ్యక్షుడు సుమీర్ జైన్ గారు, డోర్నకల్ ఇంఛార్జి కాలా రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మంద శ్రీనివాస్,పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌కు మరోఛాన్స్ లేదు

**-ఇక నో చాన్స్ అంటూ ప్రచారం**
**-పాలకొల్లులో నేటి చంద్రబాబు రోడ్‌షోకు ఏర్పాట్లు**

**తరంగాలు భీమవరం**

జగన్ విముక్త ఆంధ్రప్రదేశే తమ కూటమి లక్ష్యం అని పాలకొల్లు విపక్ష నేతలు స్పష్టం చేశారు. ఒక్క ఛాన్స్.. ఒక్క ఛాన్స్ అన్న వైసీపీకి ఇంకా నో ఛాన్స్.. అని తేల్చి చెప్పారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. రూ. 12 లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు. జగన్ విముక్త ఆంధ్రప్రదేశే తమ కూటమి లక్ష్యంగా చెప్పారు నేతలు. ఒక్క ఛాన్స్.. ఒక్క ఛాన్స్ అన్న వైసీపీకి ఇంకా నో ఛాన్స్.. అని, ఈ ఎన్నికల్లో జగన్ తట్టాబుట్టా సర్దుకోవాల్సిందేనని చెప్పారు. జనాల చేతిలో వైసీపీ చావుదెబ్బ తినడం ఖాయం అన్నారు. పాలకొల్లులో శుక్రవారం సాయంత్రం జరగబోయే చంద్రబాబు నాయుడు రోడ్ షో కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు విపక్ష కూటమి నేతలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మల



రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బోణం చినబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక వివరాలు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు చంద్రబాబు నాయుడు రోడ్ షో, భారీ బహిరంగ సభ ఉంటుందని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు కూటమి నేతలు. పాలకొల్లు ్÷ర్ స్టేషన్ సెంటర్ నుంచి గాంధీబొమ్మల సెంటర్ వరకు చంద్రబాబు రోడ్ షో ఉంటుందన్నారు. ప్రజాగళం సభను విజయవంతం చేయడానికి రైతులు, యువకులు, నిరుద్యోగులు కదిలి వస్తారని చెప్పారు. మహిళలు స్వచ్ఛందంగా గడపగడప నుంచి బయటకు వచ్చి కదం తొక్కుతారన్నారు. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వం పాలనా విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు విపక్ష నేతలు. బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్‌లో 10 శాతం తగ్గించి 26 వేల రాజకీయ పోస్టులు పోగొట్టారని ఆరోపించారు. తెలుగుదేశానికి పాలకొల్లు నియోజకవర్గం కంచుకోట అని.. ఇప్పుడు జనసేన, బీజేపీ తోడు కావడంతో మరింత బలపడిందన్నారు. శుక్రవారం పాలకొల్లులో చంద్రబాబుకు ఘన స్వాగతం పలుకుతామని చెప్పారు.

## ఇళ్ల స్థలాల పేరుతో భారీగా కమిషన్లు

**-ధరలను పెంచి కోట్లు కొల్లగొట్టిన వైసిపి**
**-టిడిపి ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి ఆరోపణలు**

**తరంగాలు-రాజమండ్రి,**

ఇళ్ల స్థలాల పేరుతో వైసీపీ నేతలు భారీగా కమిషన్లు కొట్టేశారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. అలాగే భూముల ధరలను పెంచి కోట్లాది రూపాయలు నొక్కేశారని అన్నారు. గురువారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తూర్పుగోదావరి జిల్లాలో అన్ని స్థానాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో వైసీపీ నేతలు దోపిడీ చేశారన్నారు. పింఛన్ల పంపిణీపై జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.కుట్రలు, కుతంత్రాలతో జగన్ మళ్లీ జనాన్ని మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ కార్యకర్తలను



వలంటీర్లుగా నియమించుకున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పథకాలపై ప్రచార పిచ్చితో జగన్ ఫొటోపెట్టుకున్నాడన్నారు. పిచ్చి తుగ్లక్ జగన్‌ను పిచ్చాస్పత్రిలో చేర్చాలని చెప్పారు. పిల్లలకు ఇచ్చే గుడ్డుపై దుర్మార్గుడు జగన్ ఫొటో ఎందుకని ప్రశ్నించారు. అధికారులు తటస్థంగా వ్యవహరించి ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేయాలని సూచించారు. కొంతమంది రాజమండ్రిలో ఇసుక డ్రెడ్జింగ్ చేస్తున్నారని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వైసీపీకి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. వైసీపీ మూర్ఖులను ప్రజలు ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పనిచేసిన అదికారులను మార్చాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. కాపు రిజర్వేషన్ల కోసం ముద్రగడ పద్మనాభం ఉద్యమం చేసి ఏం సాధించారని ప్రశ్నించారు. కాపులకు రిజర్వేషన్లు అవసరం లేదని చెప్పిన జగన్‌కు ముద్రగడ ఏలా మద్దతిస్తున్నారని నిలదీశారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో జనసైనికులంతా తనకు సహకరిస్తున్నారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.

